HICON SERIES

CLASS 3 TELUGU

తెలుగు వెలుగు 3

## LESSON 4






**CLICK HERE TO ACTIVATE**

**LESSON**
PART 2

# 4 తెలుగు తీపి



1. మల్లెపువ్వు కంటె - మంచి గంధముకంటె,
పంచదార కంటె - పాలకంటె,
తెలుగుభాష లెస్స - దేశభాషలకు సం
గీత భాష - తెలుగు జాతి భాష

- రసరాజు

భావం : మల్లెపువ్వులకన్నా, మంచిగంధం కన్నా, పంచదార కన్నా, పాలకన్నా, తెలుగు భాష శ్రేష్ఠమైనది. మన దేశంలోని భాషలలో సంగీతంలా వినిపించే భాష ఒక్క తెలుగు భాషే.



2. మాత, మాతృభాష, మాతృదేశంబుల,
మరువరాదు ఎచటి కరిగియైన.
అట్లు మరిచెనేని అతడె పో నీచుడు,
తెలివిగలిగి మసలు తెలుగు బాల.

- డా॥ జక్కంపూడి మునిరత్నం

భావం : ఓ తెలుగు బాలబాలికల్లారా! కన్నతల్లిని, తల్లిభాషను, జన్మభూమిని ఎక్కడ ఉన్నా, ఏనాటికైనా మరువరాదు. ఒకవేళ మరచిపోతే అతడు దుష్టుడు.

3. పంచెకట్టు కట్టి, పై మీద కండువా,
వేసి కొనిన తెలుగు వేషమగును.
అతుల సుందరమ్ము, శ్రుతి పేయమౌనట్టి,
భాషయన్న తెలుగు భాషయగును.

డా॥ అల్లూరి వేంకట నరసింహారాజు

భావం : పంచెకట్టి, మీద కండువా వేసుకొంటే అది తెలుగువారి వేషధారణకు గుర్తు. మిక్కిలి మనోహరమైనదీ, చెవులకు ఇంపైన భాష తెలుగు భాష.

4. పాలమీగడ పయి పంచదారను చల్లి
తినిన యెడల మిగుల తియ్యనగును
దీని కన్న తీపి తెలుగు పద్దెంబౌను
తెలుసుకొనుము నీవు తెలుగు బిడ్డ.

– ముదిగొండ శ్రీరామశాస్త్రి



భావం : ఓ తెలుగు బిడ్డా! పాలపై ఉన్న మీగడను పంచదారతో కలిపి తింటే మధురంగా ఉంటుంది. అయితే తెలుగు పద్యం మీగడ, పంచదారలకంటే కూడా తియ్యగా ఉంటుంది.

5. తెలుగు భాషలోన విలువ గలిగినట్టి
కథల పుస్తకములు కలవు వేలు
జ్ఞాన మోదములిడు సద్గ్రంథ జాలంబు
తెలుసుకొనుము నీవు తెలుగు బిడ్డ

– ముదిగొండ శ్రీరామశాస్త్రి




భావం : ఓ తెలుగు బిడ్డా! తెలుగు భాషలో విలువైన కథల పుస్తకాలు వేలకొలదీ ఉన్నాయి. మంచి పుస్తకాలను చదివితే విజ్ఞానం, ఆనందం కలుగుతాయి.

## అభ్యాసం

I. అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| లెస్స | = | బాగు, శ్రేష్ఠం | సుందరం | = | అందం |
| మాత | = | అమ్మ | శ్రుతిపేయం | = | వినడానికి ఇంపుగా |
| మాతృభాష | = | తల్లిభాష (తెలుగు) | పద్దెం | = | పద్యం |
| మరువరాదు | = | మర్చిపోకూడదు | మోదం | = | సంతోషం |
| అట్లు | = | ఆ విధంగా | సద్గ్రంథం | = | మంచి పుస్తకం |
| నీచుడు | = | దుర్మార్గుడు | జాలం | = | సమూహం |
| అతుల | = | సాటిలేని | | | |

## II. పదజాలం

### (అ) ఈ క్రింది ఖాళీలను పూరించండి.

1. సంగీత భాష ______________ జాతిభాష.
2. తెలివిగలిగి మసలు ______________
3. ______________ కట్టు కట్టి, పైమీద కండువా.
4. దీని కన్న తీపి తెలుగు______________
5. జ్ఞాన ______________ సద్గ్రంథజాలంబు.

### (ఆ) తారుమారైన ఈ క్రింది గేయభాగాలను సరిచేసి రాయండి.

1. తెలుగు భాష లెస్స దేశభాషలకు సం
మల్లెపువ్వుకంటె మంచిగంధము కంటె
గీత భాష తెలుగుజాతి భాష
పంచదార కంటె పాలకంటె

జ : ______________
______________
______________
______________

2. తినిన యెడల మిగుల తియ్యనగును
తెలుసు కొనుము నీవు తెలుగుబిడ్డ
పాలమీగడ పయి పంచదారను చల్లి
దీనికన్న తీపి తెలుగు పద్దెంబౌను

జ ______________
______________
______________
______________

### (ఇ) ఈ క్రింది పదాలకు వ్యతిరేకపదాలు రాయండి.

1. మంచి × ______________
2. ______________ × చేదు
3. జ్ఞానం × ______________
4. ______________ × ఖేదం
5. వికారం × ______________

(ఈ) ఈ క్రింది మాటలకు వచనాలను రాయండి.

| ఏకవచనం | - | బహువచనం |
|---|---|---|
| 1. పువ్వు | - | ________ |
| 2. ________ | - | భాషలు |
| 3. దేశం | - | ________ |
| 4. ________ | - | పుస్తకాలు |
| 5. కథ | - | ________ |

(ఉ) పాఠంలో పంచదార, పాల మీగడ కంటే తెలుగు తీయనైనదని కవులు చెప్పారు. మీకు తెలిసిన కొన్ని తీయనైన వాటిని (పదార్థాలు, కాయలు మొ॥నవి) రాయండి.

1. : ________________________________
2. : ________________________________
3. : ________________________________
4. : ________________________________
5. : ________________________________

(ఊ) ఈ క్రింది పట్టికలో కొన్ని భాషలు ఉన్నాయి. గుర్తించి రాయండి.

| | | | | |
|---|---|---|---|---|
| హిం | దీ | క | ల | త |
| మ | మ | న్న | పం | మి |
| ళ | రా | డం | జా | ళం |
| యా | ఠీ | ఒ | బీ | ఉ |
| ళం | జే | ఇం | గ్లీ | షు |

ఉదా : హిందీ

________________

________________

________________

________________

________________

III. ప్రశ్నావళి

(అ) ఈ క్రింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో జవాబులు రాయండి.

1. వేటి కంటె తెలుగు భాష శ్రేష్ఠమైనది ?
2. ఎవరు నీచుడు ?

3. తెలుగు వారి వేషం ఏంటి ?

4. అన్నింటి కంటే తీయనైనది ఏది ?

5. తెలుగు భాషలో ఉన్న వేటిని బాలబాలికలు చదవాలి ?

**(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఆరు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. తెలుగు భాష గొప్పదనం గురించి మీ సొంతమాటల్లో రాయండి.

2. తెలుగులో మీకు ఇష్టమైన దానిని గురించి రాయండి.

## IV. వ్యాకరణం

**ఈ క్రింది పదాలలో గీత గీసిన అక్షరాలను స్పష్టంగా పలకండి.**

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| కడవ | - | ఖగం | ఆట | - | పాఠం | పడవ | - | ఫలితం |
| గడప | - | మేఘం | దండ | - | ఢంకా | బలపం | - | సభ |
| చరఖా | - | పింఛం | తరువు | - | గాథ | | | |
| జలజ | - | ఝురి | వందనం | - | ధర్మం | | | |

పై పదాలలోని "క, గ, చ, జ, ట, డ, త, ద, ప, బ" వంటి అక్షరాలను తేలికగా పలుకుతాం. ఇలా తేలికగా పలికే అక్షరాలను **అల్ప ప్రాణాక్షరాలు** అంటారు.

"ఖ, ఘ, ఛ, ఝ, ఠ, ఢ, థ, ధ, ఫ, భ" ఈ అక్షరాలను ఒత్తి పలుకుతాం. ఇలా ఒత్తి పలికే వాటిని **మహా ప్రాణాక్షరాలు** అంటారు.

**(అ) 3, 4 పాఠాలలో అల్ప ప్రాణాక్షరాలు, మహాప్రాణాక్షరాలు ఉన్న పదాలను పట్టికలో రాయండి.**

| అల్పప్రాణాక్షర పదాలు | మహాప్రాణాక్షర పదాలు |
|---|---|
| | |
| | |
| | |
| | |
| | |
| | |

**(ఆ) ఈ క్రింది ఖాళీలను హ్రస్వాక్షరాలతో పూరించండి.**

ఉదా : __రక = అరక

1. ప__వ
2. __ సుక
3. __ డత
4. __ ల
5. __ నిషి
6. __ లపం

| | | |
|---|---|---|
| ఉ | ఈ | ఒ |
| మ | ఇ | బ |
| డ | మి | అ |

**(ఇ) ఈ క్రింది ఖాళీలను దీర్ఘాక్షరాలతో పూరించండి.**

ఉదా : __ట = మాట

1. __ డలు
2. __యల
3. __ డ
4. __ గితం
5. __డిద
6. __టకం
7. __రు
8. __కడ

| | | |
|---|---|---|
| కా | నా | నీ |
| ఊ | గా | మే |
| ఓ | పో | వీ |

## V. ప్రాజెక్టు పని



తెలుగు భాష తీయదనాన్ని తెలిపే పద్యం/గేయం/ పాట ఏదైనా ఒకటి సేకరించి తరగతి గదిలో ప్రదర్శించండి.